ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మూడు కొత్త క్రిమినల్ చట్టాలు 2029 నాటికి సెషన్స్ కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు న్యాయాన్ని కాలపరిమితితో అందిస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

2. రైతుల జీవితాలకు మరింత భద్రత కల్పించటానికే పలు విధానాలను ప్రభుత్వం రూపొందిస్తోందని కేంద్ర రసాయనాలు , ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు.

3. తెలంగాణ శాసనసభ - తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు , 2026తో సహా నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది.

4. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశాలో వచ్చే రెండు రోజులు దట్టమైన పొగమంచు నెలకొనే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

**SHAH-MEETING**

కొత్తగా తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాలు 2029 నాటికి సెషన్స్ కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు కాలపరిమితితో కూడిన న్యాయాన్ని అందిస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిన్న అండమాన్ నికోబార్ దీవులలోని విజయపురంలో హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొత్త క్రిమినల్ చట్టాలు దర్యాప్తులను వేగవంతం చేస్తున్నాయని , నేర నిర్ధారణ రేటును పెంచుతున్నాయని అమిత్ షా చెప్పారు. 2019 నుండి హోం మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీకి 12 సమావేశాలు నిర్వహించిందని , అవి సానుకూల ఫలితాలను ఇచ్చాయని అన్నారు. 2021లో దేశంలో మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లు లేవని, అయితే నేడు వాటి సంఖ్య వెయ్యికి చేరిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఫోరెన్సిక్ ల్యాబ్‌ల నెట్‌వర్క్ ను ఏర్పాటు చేయడానికి రాబోయే ఐదేళ్లలో 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడు లు పెట్టనున్నట్లు కూడా ఆయన తెలిపారు. 2029 నాటికి దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఒక ఫోరెన్సిక్ విశ్వవిద్యాలయం లేదా కేంద్ర ఫోరెన్సిక్ ప్రయోగశాల ఉంటుందని కూడా మంత్రి తెలిపారు.

**NSD**

## AMIT SHAH - ANDAMAN

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అండమాన్ , నికోబార్‌లో 373 కోట్ల రూపాయల విలువైన తొమ్మిది ప్రాజెక్టులను ప్రారంభించి , రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. చిన్న ద్వీపాలలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ,

అభివృద్ధికి, భద్రతను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా పునరుద్ఘాటించారు.

**ఎస్/బి ... అమిత్ షా**

**NSD**

**NADDA- CHINTAN SHIVIR**

రైతుల జీవితాల కు మరింత భద్ర త కల్పించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పలు విధానాలు రూపొందిస్తోందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన చింతన్ శివిర్ శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నడ్డా... ఈ ఏడాది దేశంలో రికార్డు స్థాయిలో ఎరువుల ఉత్పత్తి సాధించేందుకు ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల చర్యలను వివరించారు. అలాగే ఎరువుల సమతుల్య వినియోగం, వ్యవసాయేతర అవసరాల కోసం ఎరువుల మళ్లింపు లేదా దుర్వినియోగం వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు , ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ మాట్లాడుతూ ... చింతన్ శివిర్ ద్వారా 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడే ఆలోచనలు వెలువడతాయని అన్నారు.

**NSD**

**తెలంగాణ-4 బిల్లులు ఆమోదం:**

తెలంగాణ శాసనసభ - తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు , 2026తో సహా నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లు , ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయకుండా నిరోధించే

నిబంధన'ను రద్దు చేస్తుంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క ఈ బిల్లును ప్రవేశపెడుతూ ... 1980, 1990 దశకాల్లో జనాభా పెరుగుదల వల్ల తలెత్తిన ఆహార భద్రత , ఉద్యోగాలు, పేదరిక నిర్మూలన వంటి సమస్యలను ఎదుర్కోవడానికి 1994లో ఈ నిబంధనను తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. అసెంబ్లీ వనపర్తి మండలంలోని 'జైన్ తిరుమలాపూర్' పేరును 'జయన్న తిరుమలాపూర్'గా మారుస్తూ తెలంగాణ పంచాయతీ రాజ్ రెండవ సవరణ బిల్లు , 2026ను కూడా ఆమోదించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన మరో రెండు బిల్లులు , తెలంగాణ (ప్రభుత్వ సేవలకు నియామకాల నియంత్రణ , సిబ్బంది నమూనా, వేతన నిర్మాణ హేతుబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2026 దాని రెండవ సవరణ కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి.

**----ఎంఎస్ఎల్**

**తెలంగాణ - పాలమూరు-రంగారెడ్డి**

మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర కరువును పరిష్కరించడానికి , సుదీర్ఘ జాప్యం వల్ల పెరుగుతున్న వ్యయాలను నివారించడానికి , పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తక్షణమే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం చారిత్రక తప్పిదాలను సరిదిద్దాలని, తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నది జలాల్లో దక్కాల్సిన వాటాను పొందాలని కూడా కోరింది. అంతర్రాష్ట్ర జల వివాదాలన్నీ పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు , నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని కూడా సభ

తీర్మానించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 3 సంవత్సరాలలో పూర్తి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీకి హామీ ఇచ్చారు . కృష్ణా నది జలాల్లో రాష్ట్ర వాటాకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు.

-----MSL

**REV. VANDE BHARAT SLEEPER – VAISHNAW**

దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఈ రైలు రాత్రిపూట సుదూర ప్రయాణాల కోసం రూపొందించబడిందని వైష్ణవ్ తెలిపారు. పూర్తిగా ఏసీ సౌకర్యం గల ఈ స్లీపర్ సర్వీస్‌ను ఈ నెల రెండవ భాగంలో గువాహటి , కోల్‌కతా మధ్య జెండా ఊపి ప్రారంభిస్తామని, ఇది భారతీయ రైల్వేల పరిధిలో సుదూర రైలు ప్రయాణాలలో ఒకటని మంత్రి పేర్కొన్నారు.

**బైట్-అశ్విని వైష్ణవ్**

**NSD**

**IMD వాతావరణం**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశాలో వచ్చే రెండు రోజులు దట్టమైన పొగమంచు పరిస్థితులు నెలకొంటాయని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ నారింజ హెచ్చరిక జారీ చేసింది. జమ్మూ-కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ , మధ్యప్రదేశ్, దేశంలోని ఈశాన్య ప్రాంతాలలో రేపు దట్టమైన పొగమంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

**PREZ MAURITIUS - ANDRA PRADESH VISIT**

మారిషస్ అధ్యక్షులు ధరంబీర్ గోకూల్ రాష్ట్రంలో ఐదు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం  నిన్న ఆంధ్రప్రదేశ్‌కు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , మారిషస్ అధ్యక్షుడికి స్వాగతం పలికారు. తర్వాత , గోకూల్ గుంటూరుకు బయలుదేరారు. ఈరోజు గుంటూరులో జరిగే 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**NSD**

**SJ MP I 4.1.26**

## SHAH-MEETING

Home Minister Amit Shah has said that three new criminal laws will ensure time-bound justice from the Sessions Court to the Supreme Court by 2029. He made these remarks while chairing a Parliamentary Consultative Committee meeting of the Ministry of Home Affairs at Sri Vijaya Puram in the Andaman and Nicobar Islands yesterday. Mr Shah highlighted that the new criminal laws are accelerating investigations and increasing the conviction rate. He said Home Ministry has held 12 meetings of the Parliamentary Consultative Committee since 2019, which have yielded positive results. Mr Shah further noted that in 2021 there were no mobile forensic labs in the country, whereas today the number has reached 1,000. He also mentioned that an investment of 30 thousand crore rupees will be made over the next five years to establish a network of forensic labs across the country. The Minister added that by 2029, every state in the country will have a forensic university or a Central Forensic Laboratory.

**<><>Pallavi/0516/hrs**
**GAURAV**
**EP-I 03-01-2026**

**AMIT SHAH - ANDAMAN**

Home Minister Amit Shah today inaugurated nine projects and laid the foundation stone of two projects worth 373 crore rupees at a function held at Sri Vijaya Puram in Andaman and Nicobar. This includes inauguration of an integrated command and control centre costing 229 crore rupees. It will be a comprehensive integrated command and control centre for security purposes, comparable to those in any developed city in India. The Home Minister said the transformation that has taken place in these 11 years is a result of BJP's unwavering commitment to considering every inch of the country's land as Mother India. He stressed that the government is committed to promoting tourism, development and fortifying security in small islands.
**(S/B AMIT SHAH https://x.com/AmitShah/status/2007408166607466936?s=20 )**

**<><>Anand/Suparna/1925 hrs**

**GAURAV EP-1**
**03/01/2026**
**REV. VANDE BHARAT SLEEPER - VAISHNAW**

Union Railway Minister Ashiwini **Viashnaw** today inspected the nation's first Vande Bharat sleeper train. Talking to the media Mr. **Vaishnaw** said that the train is designed for overnight and long-haul journeys. The Minister stated that the fully air-conditioned sleeper service will be flagged off in the second half

of this month between Guwahati and Kolkata, marking a major upgrade in long-distance rail journeys under Indian Railways. He added that the Vande Bharat sleeper marks the next phase of India's semi-high-speed rail transformation, promising faster travel, better comfort and modern safety systems. Mr **Vaishnaw** highlighted that the train is equipped with state-of-the-art passenger amenities, including comfortable sleeper berths, automatic doors and modern toilets.

**BYTE- ASHIWINI VAISHNAV**

**https://x.com/airnewsalerts/status/2007395243201830920?s=20**

**<><>NITIKA/ANAND/1631 HRS**

**GAURAV EP 3.1.26**

**NADDA- CHINTAN SHIVIR**

Union Minister of Chemicals and Fertilizers, JP Nadda today said that the government's policies are guided by the goal of making the lives of farmers easier and more secure. Addressing the Chintan Shivir camp in New Delhi, the Minister highlighted the farmer-friendly measures taken by the government to achieve a record fertilizer production in the country along with necessary imports this year. He further said that the government will work to tackle issues such as the balanced use of fertilizers and the diversion or misuse of fertilizers for non-agricultural purposes. On the occasion, Minister of State, Anupriya Patel said that the Chintan Shivir will help generate ideas that will aid in making India a developed nation by 2047. During the camp, 15 different groups engaged in deliberations including self-sufficiency in fertilizer production, farmer awareness and improving the fertilizer ecosystem through

digital means.

**<><>Drishti/Pallavi/2027 hrs**

TELANGANA – 4 BILLS PASSED:

The Telangana Legislative Assembly has unanimously passed four Bills, including the Telangana Panchayat Raj (Amendment) Bill, 2026, which abolishes the long standing “two child norm” that barred candidates with more than two children from contesting local body elections. Introducing the Bill, State Panchayat Raj minister Anasuya Seethakka recalled that the restriction was enacted in 1994 to tackle population surge concerns of the 1980s and 1990s, like threats to food security, jobs and poverty reduction. The minister noted that the total fertility rate in rural Telangana has now declined to 1.7 children per woman — and maintaining the current fertility rate of 1.7 may adversely affect the State’s demographic dividend in the future. The Assembly also passed the Telangana Panchayat Raj (Second Amendment) Bill, 2026, renaming ‘Jaintirumalapoor’ in Wanaparthy mandal as ‘Jayanna Tirumalapur’. Two other Bills introduced by Deputy Chief Minister Bhatti Vikramarka, the Telangana (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2026, and its second amendment, were also passed unanimously.

----MSL

**Telangana –seeks Centre clearances for Palamuru-Rangareddy Lift Irrigation:**

Telangana State Legislative Assembly has passed a unanimous resolution pressing the Centre for immediate clearances for the

Palamuru-Rangareddy Lift Irrigation project to solve acute drought in Mahabubnagar and escalating costs caused by prolonged delays. The resolution also sought to correct the alleged historic wrongs, and to get the due share in River Krishna water for Telangana state. The House also resolved that no permissions should be granted for Andhra Pradesh's proposed Polavaram-Banakacherla project and Nallamalasagar link project until all inter-state water disputes are fully resolved. Telangana Chief Minister Revanth Reddy has assured the Assembly that Palamuru-Rangareddy Lift Irrigation Project will be completed in 3 years and vowed that no injustice will be allowed to happen to the state share in Krishna River water.

The Chief Minister was replying to a short duration discussion held on Krishna River water in the State Legislative Assembly late last night. Emphasising that regional interest overrides political loyalty, he alleged former chief minister K. Chandrashekar Rao of weakening Telangana's water rights. He alleged that the groundwork for the controversial Godavari–Banakacherla diversion was laid in 2O16 during the previous government, claiming that an admission about surplus waters in River Godavari at a Jal Shakti meeting encouraged the Andhra Pradesh government to pursue the Banakacherla plan. He further charged that Mr Rao agreed to cap Telangana's share at 299 TMC while allowing Andhra Pradesh to draw 512 TMC, a decision he said gravely disadvantaged the state. Earlier, State Irrigation Minister Uttam Kumar Reddy presented a detailed report over Krishna Water with the help of a powerpoint presentation in the house. -----MSL

**GAURAV EP I**
**3.1.26**

**EVE. IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued orange alert for dense to very dense fog conditions in Delhi, Haryana, Chandigarh, Punjab, Uttar Pradesh, Bihar and Odisha for the next two days. The Met Department has forecast dense fog conditions over Jammu-Kashmir, Ladakh, Himachal Pradesh, Uttarakhand, Rajasthan, Chhattisgarh, Jharkhand, West Bengal, Madhya Pradesh and north-eastern parts of the country tomorrow. Due to dense fog conditions in the national capital and NCR region today several flights experienced disruptions. Talking to Akashvani News, an official from Delhi Airport said that 72 flights were cancelled due to low visibility at Indira Gandhi International Airport. Meanwhile, the air quality in Delhi-NCR has been registered in the poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 275 as of 8 PM today.

**<><>Drishti/Pallavi/2028 HRS**

**GAURAV : PAWAN EP-I 03.01.2026**

**PREZ MAURITIUS - ANDRA PRADESH VISIT**

The President of Mauritius, Dharambeer Gokhool arrived in Andhra Pradesh today on a five-day official visit to the State. On his arrival, he was accorded a ceremonial welcome at Gannavaram Airport in Krishna district. Andhra Pradesh Minister for Tourism and Cinematography, Kandula Durgesh, received the President of Mauritius and conveyed greetings on behalf of the State Government. After his arrival, President Gokhool proceeded to Guntur. He will attend the 3rd World Telugu Conference tomorrow at Guntur as the Chief Guest.

<><><>**ALLU MURALI/VIJAYAWADA/MAIL/2022 HRS**